ఒక్క విద్యార్థి.. ఇద్దరు టీచర్లు !

- న్యూ బంజారా హిల్స్ తండా ప్రభుత్వ పాఠశాల చిత్రం

మన తెలంగాణ/పెన్‌పహాడ్ : ఒకే ఒక్క విద్యార్థి కోసం ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులు నిర్వహించడం ఎంతవరకు సమంజసం? విద్యాశాఖ అధికారుల పనితీరు చర్చనీయాంశం అయింది. మండలంలోని న్యూ బంజారా హిల్స్ తండా ప్రభుత్వ పాఠశాలను క్షేత్రస్థాయిలో సందర్శించినప్పుడు కేవలం ఒక్క విద్యార్థిని మాత్రమే కనిపించగా, ఇద్దరు ఉపాధ్యాయులు విధుల్లో ఉండటం గమనార్హం. పాఠశాల రికార్డుల్లో ముగ్గురు విద్యార్థులు ఉన్నట్లు చూపుతున్నప్పటికీ, ప్రత్యక్ష పరిశీలనలో ఒక్క విద్యార్థిని మాత్రమే కనిపించింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకం, సర్దుబాటు ఉండాల్సిన అవసరం ఉంది. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు, ఒకే ఒక్క విద్యార్థి ఉన్న పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు కొనసాగడం అధికారుల ప్రణాళికపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తు, ప్రభుత్వ ప్రజాధనం, ఉపాధ్యాయుల సేవలను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ పాఠశాల పరిస్థితిపై సమీక్షించి, అవసరమైన చోట ఉపాధ్యాయుల సర్దుబాటుపై నిర్ణయం తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

- 112కు సమాచారం.. ఫోన్ లొకేషన్ ఆధారంగా రక్షణ

మన తెలంగాణ/తిప్పర్తి: తిప్పర్తి ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన పోకల ముత్తయ్య కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. శనివారం రాత్రి 8 గంటల సమయంలో కుటుంబ సభ్యులు 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు ఫోన్ లొకేషన్ ఆధారంగా అదే గ్రామంలో ముత్తయ్యను కాపాడారు. అనంతరం గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులను గ్రామ పెద్దలు, గ్రామస్తులు అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం



మన తెలంగాణ/బీబీనగర్ : అర్హులైన పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాఘవాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన కోర్ని మహేందర్, అంబటి మహేష్, తిరుపెల్లి శ్రీను ఇళ్ల నిర్మాణం కోసం సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావడంతో వారి సొంతింటి కల సాకారమయ్యే దిశగా మరో అడుగు పడింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత మహేష్, వార్డు సభ్యులు తోరుపునూరి రవి, న్యాలపట్ల అజయ్, రక్తని పూర్ణిమ కుమార్, పొట్ట మంగమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల కుమారస్వామి, రక్తని మల్లేష్, కోర్ని పాండు, శివతేజ, ప్రసాద్, రాహుల్, మణి తదితరులు పాల్గొన్నారు.

నారాయణగూడెంలో గడ్డివాము దగ్ధం



మన తెలంగాణ/మునగాల : మండల పరిధిలోని నారాయణగూడెంలో అగ్ని ప్రమాదం జరిగి గడ్డివాము దగ్ధమైన సంఘటన ఆదివారం జరిగింది. స్థానిక హైస్కూల్ పక్కన ఉన్న గడ్డివాములకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారని తెలిసింది. ఈ ప్రమాదంలో సుమారు 150 గడ్డి మోపులు పూర్తిగా కాలిపోయాయి. వెంటనే సర్పంచ్ కాంపాటి వెంకట్ స్పందించి ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించారు. అదే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది దారా రవి ద్వారా గ్రామంలోని ట్యాంకర్‌ను నీటితో నింపించి మంటలను అదుపు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. కోదాడ నుంచి వచ్చిన ఫైర్ ఇంజన్‌తో మంటలను పూర్తిగా చల్లార్చారు. పశువుల కోసం పశుగ్రాసాన్ని వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసి గడ్డివాములు ఏర్పాటు చేసుకున్నామని, వాటికి నిప్పుపెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు మిట్టగనుపుల రోశయ్య, తాళ్లపాక శివ కంటపడి పెట్టారు.

వేధింపుల ఆరోపణలపై ఇద్దరిపై కేసు


- సర్పంచ్ రామకృష్ణ, కానిస్టేబుల్ వీరబాబుపై ఫిర్యాదు

మన తెలంగాణ/సూర్యాపేట : మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చివ్వేంల మండలం ఉండ్రుగొండ గ్రామ సర్పంచ్ రామకృష్ణ, పోలీస్ కానిస్టేబుల్ వీరబాబుపై వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో సూర్యాపేట 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సర్పంచ్, కానిస్టేబుల్ గత కొంతకాలంగా వేధిస్తున్నారని మహిళ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న ఆధారాలను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్‌పై వచ్చిన ఆరోపణల విషయమై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.ఈ కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగిస్తూ, ఆధారాల మేరకు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్ , సొత్తు స్వాధీనం

మన తెలంగాణ/చిట్యాల: నేరడ గ్రామంలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి,సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఆదివారం సీఐ సురేష్, ఎస్సై బి. వెంకటరెడ్డి వెల్లడించారు. సీఐ మాట్లాడుతూ.. నేరడ గ్రామంలో ఈ నెల 16న దొంగతనం జరిగిందన్నారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన కడారి రాఘవేంద్ర దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడి నుంచి రూ.5 లక్షల నగదు, 2.5 గ్రాముల బంగారు చెవి కమ్మలు, హీరో స్ప్లెండర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

కారు బీభత్సం.. కూలిన ఇంటి ప్రహరీ



మన తెలంగాణ/మోత్కూర్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్టపై ఆదివారం సాయంత్రం కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చిన కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ ఇంటి ప్రహరీ గోడను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రహరీ గోడ పూర్తిగా కూలిపోయింది. గోడ కూలి పడటంతో ఇంటి ఆవరణలో ఉన్న బైక్ ధ్వంసమైంది.ప్రమాద సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. వారు అతివేగంగా కారు నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు. మోత్కూర్‌లో ఒక ఫంక్షన్‌కు వచ్చి తిరిగి హైదరాబాద్‌కు వెళ్తున్నట్లు చెప్పారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం, గాయాలు సంభవించకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇంటి ప్రహరీ గోడ, బైక్ ధ్వంసం కావడంతో ఆస్తి నష్టం వాటిల్లింది.

కిడ్నీ బాధిత కుటుంబానికి సరుకులు

- రూ.15 వేల విలువైన నిత్యావసర సరుకుల అందజేత

మన తెలంగాణ/చౌటుప్పల్ : మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఇటుక మల్ల మహేందర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అర్ధ వెంకట్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.15 వేల విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. మహేందర్, ఆయన భార్య ఇద్దరూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని తెలుసుకుని ఆయన చలించిపోయారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ఆర్థిక సహాయం అందించగల దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని అర్ధ వెంకట్ రెడ్డి కోరారు. సరుకులు అందజేసిన దాత అర్ధ వెంకట్ రెడ్డికి బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు కరువు సాయం ఏదీ?

- పేరుకే కరువు మండలాలు.. నష్టపరిహారం చెల్లించరా?

మన తెలంగాణ/చండూర్ : కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించినప్పటికీ సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ ఆదివారం వరకు రైతులకు ఎలాంటి సాయం అందలేదన్నారు.చండూరు మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో ఎలనినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు నష్టపోయిన మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినా, ఆదివారం వరకు ఎలాంటి కరువు సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.కరువుతో నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని, బ్యాంకు రుణాలను కూడా రద్దు చేయాలని అన్నారు.

పానగల్ ఆలయంలో కళా విభావరి

- ముఖ్యఅతిథిగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

మన తెలంగాణ/నల్గొండ రూరల్ : నల్లగొండ పట్టణంలోని చారిత్రక పానగల్ ఛాయా సోమేశ్వరాలయ ప్రాంగణంలో శ్రీ వాగ్దేవి కళా సమితి, హైదరాబాద్ ఆధ్వర్యంలో సంగీత కచేరి, హరికథ, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.శాస్త్రీయ కళలు, ఆధ్యాత్మికత మేళవించిన ఈ సాంస్కృతిక కార్యక్రమానికి నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కే. సాయి వల్లి నిఖిత ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హరికథా గానం, శాస్త్రీయ సంగీత గీతాలు, వివిధ నృత్య రూపకాలు ఆద్యంతం అలరించాయి.గిరిజి సుతునకు నృత్యంతో ప్రారంభమైన ప్రదర్శనలు శ్రీ గణనాథ, శక్తి సహిత గణపతి గీతాలు, భో శంభో, జయ జయ దుర్గే నృత్యాలతో ఉత్సాహంగా కొనసాగాయి.ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అద్భుతమైన శాస్త్రీయ కళ కూచిపూడి నృత్యమని పేర్కొన్నారు. నాట్యం కేవలం అడుగుల కలయిక కాదని, భావాలను పలికించే గొప్ప భాష అని అన్నారు. అభినయం, లయ, తాళం, సంగీతం కలగలిసిన కళా సౌందర్యమే కూచిపూడి అని పేర్కొన్నారు.భావితరాలకు భారతీయ కళలను అందించేందుకు దేవాలయాల వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నారుల్లో కళాభిరుచిని పెంపొందిస్తూ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కళాత్మక ప్రతిభను వెలికితీస్తున్న శ్రీ వాగ్దేవి కళా సమితి నిర్వాహకులు, గురువుల కృషిని మేయర్ ప్రత్యేకంగా అభినందించారు.అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కే. సాయి వల్లి నిఖితకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మన సంప్రదాయ కళలను కాపాడటంతో పాటు యువతలో కళల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాగ్దేవి కళా సమితి అధ్యక్షుడు ఎన్. శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆర్. రవిచందర్, కార్యదర్శి ఎన్. ఆండాళ్, జాయింట్ సెక్రటరీ ఎ. ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ ఎ. సుధారాణి, సభ్యులు ఆర్. కిరణ్, డి. అనిల్, ఆలయ ఈఓ రాపోలు బాలకృష్ణ, కార్పొరేటర్ పెరికె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి.. అరెస్టుకు డిమాండ్

- ఎస్సీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలి

మన తెలంగాణ/నాంపల్లి : నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న షెడ్యూల్డ్ కులానికి చెందిన చందుపట్ల రమణ (45)పై దాడి చేసి నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలకృష్ణను అదుపులోకి తీసుకుని, ఎస్సీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు నాంపల్లి మండల కన్వీనర్ ఎదుళ్ల సునీత డిమాండ్ చేశారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చందుపట్ల రమణకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న చందుపట్ల రమణ చెత్త సేకరిస్తున్న సమయంలో ట్రాక్టర్‌పై నిలబడి చెత్తను అందుకుని ట్రాలీలో వేస్తున్నారు. ఇసుకతో నిండిన బస్తాను పైకి ఎత్తడంలో ఆమె ఇబ్బంది పడటంతో ఆగ్రహానికి గురైన బాలకృష్ణ, ఆమెను కులం పేరుతో అసభ్యకరమైన పదజాలంతో దూషించి, సెంట్రింగ్ కర్రతో కాళ్లపై దాడి చేసి కొట్టాడని నాయకులు ఆరోపించారు. సంఘటన జరిగిన సమయంలో అదే ప్రదేశంలో ఉన్న ప్రజలు దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, వారి మాట వినకుండా బాలకృష్ణ తిరిగి దాడి చేసేందుకు ప్రయత్నించాడని, ఇది అత్యంత దారుణమైన విషయమని వారు అన్నారు.పారిశుద్ధ్య కార్మికులపై చిన్నచూపు, వివక్ష చూపుతూ, వారు ఏమీ చేయలేరనే అహంకారంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని నాంపల్లి చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి, దాడికి పాల్పడిన ప్రధాన నిందితుడితోపాటు దూషణలకు పాల్పడిన వారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులపై దాడులు పునరావృతం కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని సిఐటియు మండల కన్వీనర్ సునీత డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో సిఐటియు నాంపల్లి మండల కన్వీనర్ రేవల్లి యాదయ్య, తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మిక సంఘం (సిఐటియు) మండల అధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య, గ్రామపంచాయతీ కార్మికులు గాదేపాక మరియమ్మ, ఎదుళ్ల రాములమ్మ, వంగూరి ఈరమ్మ, కొండపల్లి సులోచన, చంద్రమ్మ, బిక్షమయ్య, సఫవత్ బిక్కు పాల్గొన్నారు.



ఘనంగా కార్తీక వనభోజన మహోత్సవం

మన తెలంగాణ/సూర్యాపేట కల్చరల్ : కార్తీక మాసం సందర్భంగా సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన, వనభోజన మహోత్సవం నిర్వహించారు. యోగ గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేటలోని మీలా సత్యనారాయణ తోటలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయాన్నే యోగా సాధకులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ప్రకృతి ఒడిలో గడిపేందుకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా యోగ గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ, నిత్యం ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా సాధన ఎంత అవసరమో, ప్రకృతితో మమేకమై నిర్వహించే వన సమారాధనలు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. సామూహికంగా కలిసిమెలిసి గడపడం వల్ల సభ్యుల మధ్య ఆత్మీయత, ఐకమత్యం పెంపొందడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ వనభోజన మహోత్సవంలో భాగంగా ప్రకృతి వాతావరణంలో ప్రత్యేక యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతరం అందరూ కలిసి సామూహికంగా వనభోజనాలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ముఖ్య నిర్వాహకులు, సీనియర్ సాధకులు, సభ్యులు పాల్గొన్నారు.



బడుగు బలహీనుల కోసం పోరాడిన నేత యాదగిరిరెడ్డి

మన తెలంగాణ/గుండాల : రామన్నపేట మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా సుద్దాల గ్రామంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కుసుమాని హరిచంద్ర మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి యాదగిరిరెడ్డి అని అన్నారు. చిన్ననాటి నుంచే కమ్యూనిస్టు జెండా కింద పెరిగిన ఆయన.. మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా సొంత ఇల్లు నిర్మించుకోలేదని కొనియాడారు.
ఆయన మృతితో ప్రజా ఉద్యమాలకు తీరని లోటు ఏర్పడిందని, ఆయన పోరాట స్ఫూర్తితో ఆయన కలగన్న నవ సమాజ నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సుద్దాల గ్రామ సర్పంచ్ మహోదయ మాట్లాడుతూ.. అట్లాస్ సైకిల్ నుంచి అసెంబ్లీ వరకు వెళ్లిన యాదగిరిరెడ్డి ఈ ప్రాంతానికి వినలేని సేవ చేశారని అన్నారు.
ఈ గ్రామానికి సబ్‌స్టేషన్, పాఠశాల ఏర్పాటు చేయడంతో పాటు వందల ఎకరాల భూమిని పంపిణీ చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. వర్ధంతితోపాటు జయంతిని కూడా నిర్వహించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, ఏవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు బద్దుల శీను, మండల సహాయ కార్యదర్శి సత్యనారాయణచారి, స్వామి కృష్ణారి, వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మహిళలు హక్కుల కోసం పోరాడాలి


- డిసెంబర్ 13న జరిగే సభలను విజయవంతం చేయాలని పిలుపు
- మహిళలు తమ హక్కుల సాధనకు నిరంతరం పోరాడాలి
- జిల్లా మహిళా సమాఖ్య కన్వీనర్ గిరి రమ పిలుపు

మన తెలంగాణ/నాంపల్లి : అణచివేతకు గురవుతున్న మహిళలు తమ హక్కుల సాధనకు నిరంతరం పోరాడాలని జాతీయ మహిళా సమాఖ్య నల్లగొండ జిల్లా కన్వీనర్ గిరి రమ పిలుపునిచ్చారు.ఆదివారం నాంపల్లి సీపీఐ కార్యాలయంలో జరిగిన మండల మహిళా సమాఖ్య మూడో మహాసభకు హాజరైన సందర్భంగా ఆమె మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. నాంపల్లి మండల మహిళా సమాఖ్య కన్వీనర్ మెగావత్ వల్లి అధ్యక్షతన మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమ జెండాను ఆవిష్కరించారు.మహాసభకు వివిధ గ్రామాల నుంచి మహిళా ప్రతినిధులు, సీపీఐ నాయకులు హాజరయ్యారు.సమావేశంలో గిరి రమ, మునుగోడు నియోజకవర్గం మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు మాధగోని విజయలక్ష్మి, మాధగోని సత్యమ్మ, సీపీఐ మండల కార్యదర్శి సూచన బోయిన రమేష్ మాట్లాడుతూ.. డిసెంబర్ 13న నల్లగొండ జిల్లాలో జరిగే భారత జాతీయ మహిళా సమాఖ్య మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభకు నాంపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి మహిళలు అధికంగా తరలిరావాలని కోరారు. మహిళలు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు అవసరమని పేర్కొన్నారు.మహిళల భద్రత, సమాన పనికి సమాన వేతనం, రాజకీయ, ఆర్థిక సాధికారత సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహాసభలో భాగంగా మహిళల హక్కులు, సామాజిక న్యాయం, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.నాంపల్లి మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక: మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా మెగావత్ వల్లి, ప్రధాన కార్యదర్శిగా కొల్లేటి శోభారాణి, సహాయ కార్యదర్శిగా మోగుదాల సైదమ్మ, ఉపాధ్యక్షులుగా శెట్టిపల్లి ఈశ్వరమ్మ, కోశాధికారిగా ఊరిపక్క బాయమ్మ, మహిళా సమాఖ్య మండల కార్యవర్గ సభ్యులుగా నారపాక రాధ, కానుగుల మంజుల, చెన్నోజు ఆదిలక్ష్మి, గోడేటి ముత్యాలి, బుషిపాక అరుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా సమాఖ్య సభ్యులు బుష్పాక సైదమ్మ, బుష్పాక పద్మ, శోధన బోయిన ఎల్లమ్మ, గిరి పద్మ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లపై దుండగుల కన్ను

- రాగి వైర్ల కోసం వచ్చి.. అల్యూమినియం వైర్లు చూసి వదిలేసిన దుండగులు

మన తెలంగాణ/పెద్దవూర : నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం నాయనవాణికుంట గ్రామ శివార్లలో గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్ల వైర్లను కట్‌చేసి వెళ్లిపోయారు. దీంతో అక్కడ కలకలం రేగింది. రాత్రి వేళల్లో గ్రామ శివార్లలోని ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని దుండగులు ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి వైర్లు ఉంటాయని భావించి వాటిని కట్‌చేయగా, లోపల అల్యూమినియం వైర్లు ఉండటంతో వాటిని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని గుర్తించిన రైతులు పోలీసులకు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ పరికరాల చోరీలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



IKF FINANCE
ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్: నెం. 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్,
విజయవాడ - 520 010. ఫోన్ నెం.: 0866-2474644.
స్థానికత ప్రకటన స్థిరాస్తి కొరకు) రూల 8-(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మెసర్స్ ఐఐఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకితమందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి సంబంధిత రుణగ్రహీతలను సదరు నోటీసు ప్రకారము నోటీసు ప్రకారం తేదీ నుండి 60 రోజులలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తం మరియు వాస్తవ చెల్లింపు తేదీ వరకు అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులను తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకంచారు స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకీతమను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లయితే మెసర్స్ ఐఐఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు సంబంధిత తేదీల నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీల క్రింద వర్తించును.

రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు, సెక్యూరిటీలు బకాయి మొత్తాలు డిమాండ్ నోటీసు వివరాలు సెక్షన్ 13(2) క్రింద పంపబడినవి మరియు సదరు మొత్తం దాని క్రింద క్లియర్ చేయబడినవి మరియు స్వాధీనత తేదీ దిగువ విధంగా ఇవ్వబడినది.

(1) రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/ల పేర్లు: (1) మెసర్స్ సూర్య ఆటో ఎంటర్‌ప్రైజెస్, దాని యజమాని వివిడ్ కుమార్ పుచిలాల ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతోంది. (2) శ్రీ వివిడ్ కుమార్ పుచిలాల, తండ్రి శ్రీ నాగరాజు పుచిలాల, (3) శ్రీమతి పుచిలాల లక్ష్మి భర్త శ్రీ నాగరాజ